అక్రమ సంబంధమే హత్యకు దారితీసింది

- ఏఎస్పీ రామేశ్వర్‌రావు
- హత్యకేసు ఛేదించిన పోలీసులు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రామేశ్వర్‌రావు

అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 19 : అచ్చంపేట మండలంలోని నడింపల్లి గ్రామ శివారులో ఈ నెల 15న బూరం వీరయ్యను హత్య చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అదనపు ఎస్పీ రామేశ్వర్‌రావు తెలిపారు. శనివారం ఆయన అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. హత్య ఘటనకు సంబంధించిన నడింపల్లికి చెందిన సుగూరు మహేశ్, పదిర శివ, ఎడ్ల మహేశ్ ముగ్గురు వ్యక్తులు మృతుడు వీరయ్య తన కొడుకు వెంకటేశ్‌తో అచ్చంపేట నుంచి నడింపల్లికి బైక్‌పై వెళ్తుండగా మధ్యలో దారికాచి గొడ్డలి, సుత్తితో బలంగా దాడి చేయడంతో వీరయ్య అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. దీనికి ప్రధాన కారణం గత నెల 10న వీరయ్య కొడుకు వెంకటేశ్(25) సుగూరు మహేశ్ భార్యను బలవంతంగా గుంటూరు ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ మహేశ్ కుటుంబ సభ్యులు వారిని అక్కడ చేధించి తన భార్యను తీసుకెళ్లినం దుకు కోపంతో అతడిపై దాడి చేశారన్నారు. అంతటితో ఊరుకోకుండా వెంకటేశ్ తన భార్యకు సంబంధించిన ఫొటోలు స్టేట స్‌లో పెట్టుకోవడం వలన అందుకు ప్రతీకారంగా అతడి తండ్రిని టార్గెట్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చేధించడంలో అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ రవీందర్ తన సిబ్బంది పని తీరును అదనపు ఎస్పీ అభినందించారు.

ఆధారాలతో కోర్టులో హాజరుపరుస్తాం

సుగూరు మహేశ్, పదిర శివ, ఎడ్ల మహేశ్‌లపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని, ఆ ముగ్గురిపై కూడా గతంలో నేర చరిత్ర ఉండడం వల్ల రౌడీషీటర్ కేసు కూడా నమోదు చేశామని, హత్య చేయడానికి ఉపయోగించిన కారు, పల్సర్ బైక్‌తో పాటు గొడ్డలి, సుత్తిలను సీజ్ చేశామని, అన్ని పక్క ఆధారాలతో కోర్టులో సమర్పించి నిందితులకు శిక్షపడేలా ఛార్జ్‌షీట్ నమోదు చేస్తున్నామన్నారు. ప్రజలు చిన్నచిన్న విషయాలకు, పంతాలకు పోకుండా ఏ సమస్య వచ్చిన నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అలా చేయడం వలన సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సమావేశంలో డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ రవీందర్, ఉప్పునుంతల, అచ్చంపేట ఎస్సై2 వెంకట్‌రెడ్డి, ఇందిర పాల్గొన్నారు.

ప్రతి పశువుకు టీకాలు వేయించాలి

- జిల్లా పశువైద్యాధికారి జ్ఞానశేఖర్

టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

తిమ్మాజీపేట, ఏప్రిల్ 19 : ప్రతి పశువుకు గాలికుంటు నివారణ టీకాలు వేయాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి జ్ఞానశేఖర్ సిబ్బందికి సూచించారు. మండలంలో కొనసాగుతున్న గాలికుంటు నివారణటీకాల పంపిణీని శనివారం ఆయన మండల కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీకాలు వేసిన వివరాలను భారత్ పశుదాన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆవంచ పశువైద్యాధికారి శ్రావణి, సిబ్బంది విజయలలిత,తిరుపతయ్య, అమీర్, గోపాల మిత్రలు జ్జీవన్, స్వామి, మన్మదాచారి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి రానియొద్దు

తిమ్మాజీపేట, ఏప్రిల్ 19 : వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రమేశ్ ఆదేశించారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంట్రా, గ్రీడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించాలి

వంగూరు, ఏప్రిల్ 19 : భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అందించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ కోరారు. ఈ నెల 21, 22న శంషాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం 4వరాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను జాజాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, వెంకటస్వామి పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

బిజినేపల్లి, ఏప్రిల్ 19: గర్భిణులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మాతా శిశుసంరక్షణ జిల్లా ప్రోగ్రామ్ అధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పాలెం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ప్రతి గర్భిణి ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవించేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, రాజేశ్‌కుమార్ ఉన్నారు.

వైద్యపరీక్షలు చేయాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 19: కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో శనివారం మక్కాకు వెళ్లే హజ్ యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు, టీకాకరణ చేయాలని జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి స్వరాజ్యల క్షిక్షి వినతిపత్రం అందజేశారు. ప్రెసిడెంట్ షేక్‌ఫరీద్ అహ్మద్ మాట్లాడుతూ ఈ నెల 26న శనివారం రూబీగార్డెన్‌లో మక్కాకు వెళ్లే 27మందికి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రవికుమార్ తదితరులు ఉన్నారు.

నేటినుంచి బండలాగుడు పోటీలు

లింగాల,ఏప్రిల్ 19 : కోదండరామాలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 20న ఆదివారం ఎద్దుల జిల్లా స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సింగిల్‌విండో మాజీ చైర్మన్ కొండల్‌రావు శనివారం ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం సెల్ 9490303377 సంప్రదించాలన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mudavath Ramesh S/o M. Pandu, aged 37 years, Occ: Business, R/o Devadarikunta thanda Village, Uppununthala Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు పెదూల్బ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన అక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.1-1/21, total extent 260 Sq.yards, RCC roof plinth area 676 Sq.fts., situated within the limits of Devadarikunta thanda, Uppununthala Mandal, Nagarkurnool Dist. **bounded by: East:** Land of Dasru & Gopal, **West:** Road, **North:** Muthyalamma Temple. **South:** House of Mothya.

K. CHANDRA MOULI, B.Com, LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

సర్టిఫికెట్లు అందజేత

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 19 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఐఐటీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిక్షేషన్ స్కిల్స్‌లో శిక్షణపూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారుకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేశ్ కుమార్, వెంకటయ్య, ఎండీ సోఫిషాషా, మహేష్ పేడుడు, బాలు, విష్ణు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను శిక్షించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 19: యూపీలోని రాంపూర్ బదిర బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఐఆర్‌డీ మహిళా విభాగం జిల్లా కమిటీ రాష్ట్ర కమిటి సభ్యులు గౌతమ్, జిల్లా అధ్యక్షుడు కుర్మయ్య ప్రకటనలో డిమాండ్ చేశారు. దాన్‌సింగ్ బధిర బాలికను నమ్మించి వ్యవసాయ పొలాల్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బధిర బాలికపై అత్యాచారం చేసిన నిందితునిపై పోక్సో చట్టంతోపాటు 2016 ఆర్పీడి చట్టం సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BRS T-SHIRTS
★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.
NT-325302-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా చేయాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్
- సీఎంఎస్‌టీఈఐ పథకాన్ని కొసాగించాలి
- హైదరాబాద్‌లో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడి
- అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్‌లో గిరిజన సంక్షేమ భవన్‌ను ముట్టడిస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు



బీఆర్ఎస్‌వీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 19 : గిరిజన విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి బీఆర్ఎస్ హయాంలో సీఎంఎస్‌టీఈఐ పథకాన్ని కొసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్‌లో గిరిజన సంక్షేమ భవనాన్ని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు కొర్రవంశీనాయక్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముట్టడికి యత్నించిన గిరిజనసంఘం నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి 200మంది గిరిజన నిరుద్యోగ విద్యార్థులను ఎంపికచేసి (ఐఎస్‌బీ) బెంగళూరు ఇనిస్ట్యూట్‌లో 6 నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి ఎంపికైన వారికి స్టార్టప్ కంపెనీ పెట్టుకోవడానికి రూ.కోటి రుణ సదుపాయం కల్పించి, అందులో రూ.50లక్షలు బ్యాంక్ రుణం, మరో రూ.50 లక్షలు ప్రభుత్వ సబ్సిడీ రూపంలో అందించేవారన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక వేత్తలను, పథకాన్ని పట్టించుకోవడం లేదన్నారు.

నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజన విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టైన వారిలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనూనాయక్, నాయకులు కిరణ్‌నాయక్, కిషన్‌నాయక్, రాజశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఉప్పునుంతల, ఏప్రిల్ 19 : పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం సదగోడులో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హుస్సేన్, శ్రీను, గోపాల్, నరసయ్య, బాలకాశి, నిరంజన్ పాల్గొన్నారు.

తాసీల్దార్‌గా యూసుఫ్‌అలీ నియామకం

ఊర్కొండ, ఏప్రిల్ 19 : మండల నూతన తాసీల్దార్‌గా యూసుఫ్‌అలీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన రాంకోటి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న యూసుఫ్‌అలీ మండల తాసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 19 : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని ఎంఈవో ఇమ్మానూయేల్ అన్నారు. బడిబాటలో భాగంగా పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

గుండెపోటుతో ప్రయాణికుడు మృతి

కల్వకుర్తి, ఏప్రిల్ 19 : కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం గుండెపోటుతో పర్వతాలు(55) అనే ప్రయాణికుడు మృతి చెందాడు. ఫరూఖ్‌నగర్ మండలం చింతకుంటకు చెందిన పర్వతాలు తన భార్యతో కలిసి ముకురాలకు బయలుదేరాడు. కల్వకుర్తి బస్టాండ్‌లో బస్సుది గిన పర్వతాలు ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. తోటి ప్రయాణికులు 108 కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి పరీక్షించగా పర్వతాలు అప్పటికే చనిపోయాడు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

చారకొండ, ఏప్రిల్ 19 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రంలోనే విక్రయించాలని, దళారులకు విక్రయించి మోస పోవద్దని సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని జూపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రంగా పుల్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్త ఫముజ్జు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

చారకొండ, ఏప్రిల్ 19 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆయుర్వేద వైద్యురాలు గాయత్రి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహార పదార్థాలు, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి, ఫార్మాసిస్టు బిచ్యానాయక్, అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, సునంద, మల్లేశ్, కవిత పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గొప్పది

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 19 : ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైన పవిత్రమైన వృత్తి అని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం చిన్నకార్పాములలో హెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి పదవీవిరమణలో ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పత్రాలను అందజేయాలి

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 19 : విద్యాసంవత్సరాన్ని ముగించే రోజు విద్యార్థులందరికీ వారి విద్యప్రగతి పత్రాలను అందించాలని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మరికల్, పెద్దకార్పాముల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు.

ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, ఏప్రిల్ 19 : గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని శనివారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసెస్ ర్యాలీని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఉపాధి పనుల పరిశీలన

అమ్రాబాద్, ఏప్రిల్ 19 : పదరలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో వెంకటయ్య శనివారం పరిశీలించారు. మండలకేంద్రానికి చెందిన హైమావతి భూమి స్థలంలో భూమిచదును, లెవెలింగ్ చేసే పనులను పరిశీలించారు.

సన్నాహక సమావేశం

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 19 : దేశవ్యాప్త సార్వత్రి సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని సన్నాహక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. శనివారం సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ మాట్లాడారు.

భూ సమస్యలపై భూభారతి చట్టం

అవగాహన సదస్సులో మంత్రులు పొంగులేటి, జూపల్లి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 19 : రైతుల భూ సమస్యలు పరిష్కరించే చట్టమే భూ భారతి అని, ప్రజల అభిప్రాయాల మేరకు రూపొందించిన చట్టమని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని గగ్గలపల్లి సమీపంలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూభారతి-2025 కట్టంపై అవగాహన కార్యక్రమానికి మంత్రులు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. వందేండ్లకనుగుణంగా రూపొందించిన చట్టం భూభారతి అన్నారు. ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మే1 నుంచి ప్రతిరెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. భూభారతి చట్టాన్ని రూపకల్పన చేసిన మంత్రి పొంగులేటిని జూపల్లి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎంపీ మల్లురవి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, మేఘారెడ్డి, నారాయణరెడ్డి, సంపత్‌కుమార్, కలెక్టర్ సంతోష్, మార్కెట్‌చైర్మన్ రమణారావు పాల్గొన్నారు.అర్హులైన జర్నలిస్టులు అందరికి ఇండ్ల స్థలాలు అందించాలని, కార్పోరేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు వైద్యం అందించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేశారు.

వరంగల్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి

బిజినేపల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, ఏప్రిల్ 19: వరంగల్ సభకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులేందర్‌రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో రజతోత్సవ బహిరంగసభ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ సభను విజయవంతం చేసేందుకు తండాలు, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలస్వామి మహేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

సభను విజయవంతం చేద్దాం

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 19 : ఈనెల 27న వరంగలలో నిర్వహించే బీఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు కొల్లాపూర్ బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనువాస్ పార్టీ శ్రేణులకు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ఏర్పడి 25 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 27న బీఆర్ఎస్ శ్రేణులనుద్దేశించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో భారీ సభ నిర్వహిస్తారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలనా కొనసాగిస్తుందన్నారు. దీంతో వరంగల్ సభలో కేసీఆర్ ఏమి మాట్లాడుతారోనని తెలంగాణ ప్రజలు అసక్తితో ఎదురు చూస్తున్నారు.

గాలివాన బీభత్సం

- తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యం
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు

తడిసిన ధాన్యం చూపిస్తున్న రైతులు

బిజినేపల్లి, ఏప్రిల్ 19: మండలంలోని లట్టుపల్లి, మంగనూర్, గౌరారం, ఎర్రకుంటతండా, నక్కల చెరువు తండా, ఊడుగుకుంట తండా తదితర గ్రామాలు, తండాల్లో శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో పెద్ద పెద్ద చెట్లు విరిగిపడడమే కాకుండా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలుగ్రామాలు, తండాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి చీకటిమయ్యాయి. కోతకోసి ఆరబెట్టిన మొక్కజొన్న, వరిధాన్యాలు తడిసి ముద్దయ్యాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంట ఒక్కసారిగా వానకు తడిసిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గాలీవానతో ధాన్యం తడిసి నష్టపోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

విరిగిపడిన విద్యుత్ స్తంభాలు

నేలకొరిగిన చెట్లు

సమస్యలకు నిలయాలుగా గ్రామాలు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 19 : సమస్యలకు నిలయాలుగా గ్రామాలు మారాయని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. శనివారం సీపీఎం నాయకులు నాగర్‌కర్నూల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాపూర్ , పుల్జాల, మంతటి, బొందలపల్లి, శ్రీపురం, కుమ్మెర, గుడిపల్లి తదితర గ్రామాలతోపాటు నాగర్‌కర్నూల్ మునిసిపల్ పరిధిలోని పలు వార్డుల్లో సీపీఎం పార్టీ గత నెల రోజులుగా సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలను గ్రామంలోని నీరాహార దీక్షలు చేసి అధికారులకు సమస్యలు వివరించి పరిష్కరించాలని కోరామని , అయినా కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంనటే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, శ్రీనివాసులు, అశోక్, సురేశ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

పీఎంజేజే చెక్కు అందజేత

ఉప్పునుంతల, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలో శనివారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పీఎం జీవన జ్యోతి పథకం ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును బ్యాంకు మేనేజర్ క్రాంతికుమార్ అందజేశారు. ఉప్పునుంతలకు చెందిన మదనా గౌరు రాజు గత యేడాది జులైలో గుండెపోటుతో మృతి చెందాడు. ఇన్సూరెన్సు రూ.2లక్షలను మృతుడి భార్య తిరుపతమ్మకు అందజేశారు.

సైబర్‌నేరాలపై అవగాహన

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 19 : మండలంలోని ఐనోల్ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్దాపూర్ ఎస్సై పవన్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, వైస్ ప్రిన్సిపాల్ వినయలత, పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

కల్వకుర్తి, ఏప్రిల్ 19 : రోడ్లిలా...ప్రయాణమేలా అన్న శీర్షికన ఈనెల నమస్తే తెలంగాణ దినపత్రికలో ఏప్రిల్ 11న ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. రోడ్డుపై మట్టి పోసి గుంతలను పూడ్పించారు. కల్వకుర్తి పట్టణం ఆర్టీసీ బస్‌డిపో ఎదుట ప్రధాన రోడ్డుపై గుంతలుపడ్డాయి. దీంతో గోతులను పూడ్చి మరమ్మతులు చేయాలని అధికారులను కోరుతూ వార్త ప్రచురతమైంది.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోడేరు, ఏప్రిల్ 19 : మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన బైర పోగు రాములు అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు మాజీసర్పంచు కొమ్మ సత్యనారాయణయాదవ్ శనివారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీవార్డుసభ్యులు వెంకటేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 19 : జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మ